ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ),
MSME , Trademark , Food License (Fssai) ,
ISI License , RNI , Trust (12A-80G) ,
రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్,
న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 02-10-2025 సంపుటి : 1 సంచిక :109 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



# సూపర్ జి.ఎస్.టి - ఆర్థిక ప్రగతికి ఊతం

**- డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి.**




**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: (రిపోర్టర్ - మునిరత్నం)** ఎన్డీయే ప్రభుత్వ సూపర్ జీఎస్టీ పన్ను తగ్గించడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు రూ.15,000 వరకు నెలవారీ ఖర్చు తగ్గుతూ ఆర్థిక ప్రగతికి ఊతం ఇస్తుందని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన జీయస్టీ సంస్కరణల ఫలితంగా పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి ఏమేరకు లబ్ది చేకూరుతుందో తెలియ పరచడానికి సియం చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఈరోజు స్థానిక పూసల వీధి కూడలిలో బ్యానర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. గతంలో 4 శ్లాబుల్లో జీఎస్టీ ఉండగా ఇప్పుడు వాటిని రెండే శ్లాబులకు కుదించారని, దీంతోపాటే పేద, మధ్య తరగతి ప్రజలకు అవసరమైన వస్తువులపై 18, 12 శాతం పన్నును ఏకంగా 5 శాతానికి తగ్గించడం, అలాగే కొన్ని వస్తువులపై పన్నును సున్నా చేయడంతో ప్రజలు నిత్యం ఉపయోగించే వస్తువుల ధరలు భారీగా తగ్గి,దేశంలో పండుగ ఆనందం రెట్టింపు అయ్యిందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ జీయస్టీ 2.0 సంస్కరణలతో పన్నులు భారీగా తగ్గి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు స్థూలంగా ఏటా 8,000 కోట్ల రూపాయలు ఆదా అవుతుందని హర్షం వ్యక్తం చేశారు. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త ఉత్సాహం ఉరకలు వేస్తోందని, జీఎస్టీ రేట్లు తగ్గిన తొలిరోజైన సెప్టెంబర్ 22న ఏకంగా రూ.11 లక్షల కోట్ల విలువైన డిజిటల్ లావాదేవీలు నమోదవ్వడం, ఒకవైపు జీఎస్టీ తగ్గింపుతో ధరలు దిగిరావడం... మరోవైపు పండుగల సీజన్ కావడంతో సామాన్యులు తమ ఇంటికి పెద్ద స్క్రీన్ గల టీవీలు, ఏసీ లను ఆనందోత్సాహాలతో కొనుక్కుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి,తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా,మణి,సంజాకుల మురళీకృష్ణ, గాజుల భగత్,గంగనపల్లి రమేష్, కృష్ణమూర్తి, భాస్కర్, కిరణ్,కాలేషా,ముని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికంగా ఎదిగే అవకాశాన్ని అందిపుచ్చుకోండి

**- మత్స్యకారులతో సమావేశంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణా రెడ్డి**



**- కావలి : గాయత్రి వార్తలు** సబ్సిడీతో వచ్చే బోట్లను మత్స్యకారులు తీసుకుని ఆర్థికంగా ఎదిగే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ లో మత్స్యకారులతో జరిగిన సమావేశంలో రాష్ట్ర మత్స్య, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, రాష్ట్ర ఫిషరీస్ సెక్రటరీ రాం శంకర్ నాయక్ లతో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సముద్రాన్ని నమ్ముకొని రోజూ ప్రాణాలు పణంగా పెట్టి జీవనం సాగిస్తున్న మత్స్యకార సోదరుల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లే మత్స్యకారులకు కూడా అదే విధంగా ప్రయోజనం వచ్చేలా ముఖ్యమంత్రిని ఒప్పించి, కేంద్రానికి ప్రతిపాదనలు పంపించడానికి కృషి చేస్తామన్నారు. మీరు లైసెన్సులు సక్రమంగా పొందితే ప్రభుత్వ పథకాలన్నీ మీకు అందుతాయన్నారు. సంఘాలుగా ఏర్పడి ముందుకు వస్తే సబ్సిడీలు, రుణ సౌకర్యాలు సులభంగా లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే ఆధునిక సాంకేతికతతో వచ్చిన ఈ హార్బర్లలో చిన్న జెట్టీలు ఏర్పాటు చేసి మత్స్యకారులు వలసలు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే ఉపాధి పొందే అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మీ సమస్యలను పరిష్కరించడంలో నేను ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. మీ కష్టాలను మీ పిల్లలు ఎదుర్కోకుండా చేయడమే మా సంకల్పమని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ, వ్యవసాయ శాఖ, మెరైన్ అధికారులు, స్థానిక ప్రజా పతినిధులు, మత్స్యకారులు, మత్స్యకార కాపులు పాల్గొన్నారు..

# శ్రీకాళహస్తిలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు




**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:** శ్రీకాళహస్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీ షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో కేకేసి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రెసిడెంట్ షేక్ ఫకురుద్దీన్ అధ్యక్షతన యువతకు షేక్ కరీముల్లా కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం యువత ఆయనకు దుస్సాలువలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఫార్మర్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రూరల్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అర్జునా గురుమూర్తి పాల్గొన్నారు, అనంతరం కరీముల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కి యువత చేరడం చాలా సంతోషకర విషయం అన్నారు .యువ నాయకుల వల్ల పార్టీ బలంగా మారుతుందనీ రాబోయే రోజుల్లో అధిక స్థాయిలో యువత చేరికలు ఉండాలని ఆయన కోరారు. అదేవిధంగా అర్జున గురుమూర్తి మాట్లాడుతూ యువత పార్టీలో చేరి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. తదనంతరం ఫక్రుద్దీన్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీలోకి యువ నాయకుల చేరుకలు ఉంటాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమములో అబ్దుల్ కరీం, దయాకర్, రియాజ్, కిరణ్, వెంకీ, రబ్బానీ, అశోక్, శివ, దినే, ముని కన్నయ్య, ఇర్ఫాన్, రహమతుల్లా, ఎస్ శివ, బబ్లు షేక్, కుమార్, బాలా, తాజ్, ముని, బషీర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులారా. . తరలిరండి!

**- విజయవాడ ధర్నా - పోరుబాటకి పిలుపునిచ్చిన ఫ్యాప్టో**




**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:** శ్రీకాళహస్తి డివిజన్ ఫ్యాప్టో ఇంచార్జి బి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం శ్రీకాళహస్తి పట్టణంలోని బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలలో విజయవాడ ధర్నా పోరుబాట అనే కార్యక్రమానికి డివిజన్ స్థాయి సన్నాహక సమావేశం జరిగినది ఈ సందర్భంగా శ్రీకాళహస్తి డివిజన్ ఫ్యాప్టో ఇంచార్జి బి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన విజయవాడ ధర్నాచౌక్ వద్ద రాష్ట్రస్థాయి ధర్నా జరగనున్నదని, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నేతలు ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు తీగల వెంకటయ్య, శ్రీనివాసులు, దేవేంద్ర పెరిమిడి, వెంకటాద్రి, సుధాకర్, భారతి, గుమ్మడి మురళి, ఉదయ్ కుమార్, గోపాలకృష్ణ, రాజవేలు, వెంకటరెడ్డి, జై రామ్, చెంచురాజు, రమణయ్య, చంద్రశేఖర్, సురేష్, హరి, జయప్రకాష్, గురునాథం, ఆర్.గోపాల్, గురప్ప, సురేంద్ర, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు..ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

**కావలి : గాయత్రి వార్తలు**
**కిషోర్ రిపోర్టర్ దాసరి**



చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిలిచే విజయదశమి పర్వదినం ప్రజలందరికీ శుభాలు కలిగించాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆకర్షించారు.కావలి నియోజకవర్గం ప్రజలందరికీ విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసారు.విజయదశమి పండుగ అంటేనే అసత్యం మీద సత్యం,ఆదర్మం మీద ధర్మం, అజ్ఞానం మీద జ్ఞానం, చెడుపై మంచి సాధించే విజయానికి సంకేతమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పై అమ్మ దయ మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాలలో ధైర్యం, ధర్మం, నిజాయితీ, మానవత్వం ఎల్లప్పుడూ వెల్లివిరియాలని ఆయన అన్నారు. ప్రతి ఇల్లు ఆనందం, సౌభాగ్యం, ఆరోగ్యం,ఐశ్వర్యంతో తులతూగాలని కోరారు.

# ప్రతి ఒక్కరికి దసరా శుభాకాంక్షలు

**- మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు**



**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు:** శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే అయినా ఎస్.సి.వి నాయుడు, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి, తిరుపతి, సత్యవేడు, సూళ్లూరుపేట, వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు మరియు ఉమ్మడి కూటమి పార్టీల నాయకులకు దసరా శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో దుర్గాదేవి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ప్రసరించి సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండుగా కలగాలని ఆకాంక్షించారు.

# సత్తార్ సాహెబ్ కి నివాళులర్పించిన బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీ కాళహస్తి, గాయత్రి వార్తలు:** శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం గురువరాజుపల్లె గ్రామ సర్పంచ్ అయిన దేవరపల్లి రహీం యొక్క తండ్రి దేవరపల్లి సత్తార్ సాహెబ్ బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ సందర్భంగా వారి పార్థివదేహానికి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మరియు ఎంపీ మద్దెల గురుమూర్తి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రహీం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తిరుమల రెడ్డి, ఎంపీపీ హరి ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షులు గంగారి రమేష్, శంకర్ రెడ్డి, ప్రకాశ్, శ్రీను, రేహమతుల్లా, నాగురయ్య, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్, సర్పంచ్లు మునిశేఖర్, గిరి, యోగీశ్వర రెడ్డి, ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొట్టే సాయిని మర్యాదపూర్వకంగా కలిసిన పేటా బ్రదర్స్



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: (రిపోర్టర్ మునిరత్నం)** శ్రీకాళహస్తి దేవస్థాన నూతన చైర్మన్‌గా ఎన్నికైన కొట్టే సాయిని ఆయన స్వగృహంనందు పేటా బ్రదర్స్‌తో పాటు జనసేన కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు చైర్మన్ పదవికి ఎన్నికైన కొట్టే సాయికి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాళహస్తి దేవస్థానంలో భక్తులకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలను కల్పిస్తూ, ఆలయ ప్రతిష్టను దశదిశలా వ్యాప్తి చేసే విధంగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కలయికలో పేట చంద్రశేఖర్, పేట చిరంజీవితో పాటు గంధం శ్రీనివాసులు, తేజ, ప్రదీప్ కుమార్, కల్లిపూడి వెంకటేష్, మనీ, మహేష్, నవీన్, దినేష్, నక్క ప్రసాద్, ఆరిఫ్, ముని చంద్ర, చిరంజీవి, నాగరాజు,రమేష్
శీను తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ MLA వైస్సార్సీపీ కావలి నియోజకవర్గం ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

**కావలి : గాయత్రి వార్తలు**
**కిషోర్ రిపోర్టర్ దాసరి**




విజయాయ శుభాయ నిత్యాయై సత్యధర్మరక్షిణ్యై ? దేవ్యై దుర్గాయై నిత్యం నమో?స్తు విజయదశమ్యై అధర్మం పై ధర్మం, అసత్యం పై సత్యం సాధించిన విజయానికి ప్రతీక అయిన విజయదశమి పర్వదినం సందర్భంగా, కావలి నియోజకవర్గ ప్రజలకు, మీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. యా దేవీ సర్వభూతేషు శక్తిరూపేణ సంస్థితా ?నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమఃదేవి అమ్మవారి కృపతో మీ జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, విజయాలు నిండాలని ప్రార్థిస్తున్నాను. మీ... రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాజీ మరియు కావలి నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శం.... కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

గాయత్రి వార్తలు

హైదరాబాద్ హైటెక్స్ ఎక్సిబిషన్ సెంటర్‌లో బాలీవుడ్ కళాకారుడు మనోజ్ ముంతాషిర్ నిర్వహించిన మేరా దేశ్ పహలే – ది అన్ టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోదీ" ప్రదర్శించిన కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. దేశం కోసం, జన హితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నరేంద్ర మోడీ సేవలు చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోనున్నట్లు తెలిపారు. వడ్నగర్‌లో సాధారణ కుటుంబంలో పుట్టి బాల్యం నుంచి, ఆర్ఎస్ఎస్‌లో ప్రాచారక్‌గా కష్టసాధనతో ఎదుగుతూ, 1992లో లాల్‌చౌక్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన సాహస ఘట్టం వరకు ప్రతి అంకం మన కళ్లముందు ప్రత్యక్షంగా ఆవిష్కృతమైంది. తరువాత గుజరాత్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపి, చివరికి దేశ చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో మూడు సార్లు వరుసగా ప్రజల విశ్వాసం పొందిన ప్రధానిగా ఆపరేషన్ సిందూర్, రామ్ మందిర్, ఆర్టికల్ 379 మరియు ట్రిపుల్ తలాక్ వంటి మహా ఘట్టాలతో భారత్‌ను గర్వపడేలా చేసిన మోదీ జీ జీవన గాధను ఈ సంగీత రూపకంలో అద్భుతంగా ప్రతిబింబించారు. దేశ భక్తిని రగిలించే సంగీతం, మనసును కదిలించే నటన, కట్టిపడేసే కథనం ఇవన్నీ కలసి మోదీ జీ జీవితం ఒక యుగప్రేరణగా మిగిలేలా చేశాయి. ప్రధాని మోదీ వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న అనుభవాలు, స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని పద్య కథనం, ప్రత్యక్ష సంగీతం కలగలిపి ఉద్వేగభరితంగా ప్రేక్షకులకు అందించారు. ప్రధాని జీవితంలోని విశేషాలను తెలిపే చిత్రాలను సైతం ప్రదర్శనకు ఉంచారు. హైదరాబాద్ వంటి అద్భుతమైన నగరంలో ప్రదర్శన నిర్వహించడంపై నాటక నిర్మాత మనోజ్ తెలిపారు. రెండు గంటల పాటు సాగే మేరా దేశ్ పహలే నాటకాన్ని దేశంలోని ముఖ్య నగరాలన్నింటిలో ప్రదర్శిస్తామని వివరించారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకపోతున్న మోడీ అడుగు జాడల్లో నడుస్తూ గచ్చిబౌలి



డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ జీవిత ప్రయాణాన్ని వర్ణిస్తూ రూపొందించిన "మేరా దేశ్ పహలే – ది అన్ టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోదీ" పేరిట అపురూపమైన ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు , మాజీ గవర్నర్లు బండారు దత్తాత్రేయ, విద్యాసాగర్ రావు,కేంద్ర , బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ,ఎంపీలు ఈటెల రాజేందర్ , రఘునందన్ రావు , ధర్మపురి అరవింద్ , కొండా విశ్వేశ్వర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతమ్ జీ, ప్రేమేందర్ రెడ్డి,తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్, రవి కుమార్ యాదవ్ ,రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,రంగారెడ్డి జిల్లా సేవా పక్షం కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్,గౌరవ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పద్మ పురస్కార గ్రహీతలు, సినీ ప్రముఖులు,రంగారెడ్డి జిల్లా బీజేపీ పదాధికారులు,ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

4

# జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా బతుకమ్మ ఉత్సవాలు..

గాయత్రి వార్తలు

బతుకమ్మ పండుగ ఉత్సవంలో అన్నప్రసాద సేవను చేసుకునే అవకాశం కల్పించినందుకు సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు, కాట్ల చంద్రశేఖర్ రెడ్డి, బతుకమ్మ పర్వదిన శుభసందర్భంగా శేరిలింగంపల్లి పరిధిలోని చందానగర్ పి జె ఆర్ స్టేడియం లో జగదీశ్వర్ గౌడ్ ఆద్వర్యంలో బతుకమ్మ పండుగ ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వాహకులు ముఖ్యఅతిధి కార్యక్రమాన్ని ఉద్దేశించి జగదీశ్వర్ గౌడ్, మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను గౌరవిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అడపడుచులందరు బతుకమ్మ ఆడడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ అందరికి బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు,ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నాయకులు కాట్ల చంద్రశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు విచ్చేసి బతుకమ్మ ఆడిన మహిళలందరికి కృతజ్ఞతలు తెలియచేసారు. ప్రతి సంవత్సరంలాగానే ఈసారికూడా బతుకమ్మ పండుగ ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించినా జగదీశ్వర్ గౌడ్ ఉత్సవంలో అన్నప్రసాద సేవను చేసుకునే అవకాశం నాకు కల్పించినందుకు సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ కట్ల చంద్రశేఖర్ రెడ్డి. శేరిలింగంపల్లి ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దసరా పండుగ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలే లక్ష్యంగా సిపిఐ కౌన్సిల్ సమావేశం

**– 8 పంచాయతీలు, 4 ఎంపీటీసీ స్థానాలలో పోటీకి సిద్ధం**

**– పట్టణంలో వీలైనన్ని కౌన్సిలర్ స్థానాలలో పోటీ**

**– సిపిఐ అశ్వారావుపేట నియోజకవర్గ కార్యదర్శి : సయ్యద్ సలీం**

గాయత్రి వార్తలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సిపిఐ పార్టీ ఎన్నికలలో తమ కార్యాచరణను, వ్యూహాన్ని రూపొందించుకొనుటకు ఈరోజు సయ్యద్ మియాజాని భవన్ ( సిపిఐ పార్టీ ఆఫీస్) లో మండల కార్యదర్శి వగ్గెల అర్జునరావు అధ్యక్షతన సిపిఐ మండల, పట్టణ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ అశ్వారావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో సిపిఐ పార్టీ తన మార్కును చూపించాలని, ఇప్పటినుండే కార్యకర్తలు నాయకులు సమాయత్తమై పనిచేసి వీలైనన్ని సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ ఎన్నికలకు కూడా ఎంతో సమయం లేదని పట్టణంలో ఉన్న సిపిఐ నాయకులు కార్యకర్తలు ఇప్పటినుండే కష్టపడి పనిచేసి ఎన్నికలలో వీలైనన్ని




స్థానాలలో సిపిఐ పార్టీ నీ గెలిపించే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. మనం ప్రజల కోసం చేసిన ఉద్యమాలు, పోరాటాలే మనకు విజయం చేకూర్చి పెడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గన్నిన రామకృష్ణ, అశ్వారావుపేట మండల కార్యదర్శి వగ్గెల అర్జున్ రావు, సిపిఐ అశ్వారావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్ మరియు సిపిఐ అశ్వారావుపేట మండల, పట్టణ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# హైదర్ నగర్ లో అంబరాన్ని అంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు.

గాయత్రి వార్తలు





హైదర్ నగర్ డివిజన్ లోన హైదర్ నగర్ గ్రామంలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్ ఏర్పాటుచేసిన ఆటో పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కూకట్ పల్లి శాసనసభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయానికి చిహ్నం బతుకమ్మ పండుగ అని ఈ పండుగలు కులాలకు మతాలకు అతీతంగా అందరు పాల్గొన్నారు జరుపుకోవడం మంచి పరిణామం అని ,ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తే పార్టీ నాయకుడు సిందం శ్రీకాంత్ ని ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నర్సింగ్ రావు, ఖదీర్, రాము విష్ణు నరేందర్ రెడ్డి ,సదా రమేష్, మహ్మద్ రషీద్, నాకా శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, అబ్దుల్ సత్తార్, అషు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తులసి నగర్ లో బతుకమ్మ సంబరాలు.. మౌనిక కుమారి

**– కూచిపూడి నాట్య ప్రదర్శనలో ప్రతిభ చూపిన కట్టెల తీక్షిత**

గాయత్రి వార్తలు



కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలో అల్లాపూర్ డివిజన్ తులసి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి నవరాత్రి, బతుకమ్మ సంబరాలలో అత్యంత అట్టహాసంగా బతుకమ్మ ను పేర్చిన ఈరల మౌనిక కుమారి బతుకమ్మ అంగరంగ వైభవంగా బతుకమ్మ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. తులసి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నాట్య ప్రదర్శనలో ప్రతిభ చూపిన కట్టెల తీక్షితకి బహుమతి అందజేసిన అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# దసరా సందర్భంగా పరిశుద్ధ కార్మికులకు బట్టల పంపిణీ...

**– మాజీ సర్పంచ్ కాళిదాస్...**

గాయత్రి వార్తలు

విజయ దశమి పురస్కరించుకొని మనోహరాబాద్ మండలం లోని కాళ్లకల్ గ్రామ పంచాయతి లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు మాజీ ఇంచార్జి సర్పంచ్ కాళిదాసు దంపతులు బట్టలు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం కార్మికలకు కాళిదాసు దంపతులు బట్టలు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్బంగా పంచాయతి కార్మికులకు తమ వంతు సహాయంగా ప్రతి సంవత్సరం బట్టలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం తమకు స్వంత బిడ్డలాగా పండుగకు బట్టలు పంపిణీ చేయడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.



# శివార్ వెంకటాపూర్ లో ఘనంగా దుర్గామాత పూజలు

గాయత్రి వార్తలు

మర్కుక్ మండలంలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో దుర్గ భవాని పూజలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజున దుర్గ భవానికి ఘనంగా భక్తులు ప్రజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రాజేష్ కార్తీక్, బాబు, సాయికిరణ్, మహేష్, అనిల్, శేఖర్, ప్రవీణ్, ఆనంద్, నరేష్, కరుణాకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# త్రాగునీరు లేక నీళ్ల బిందెలు పట్టుకొని రోడ్డెక్కిన : గ్రామస్తులు

గాయత్రి వార్తలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఉట్లపల్లి గ్రామస్తులు నీళ్లు కావాలి అని రోడ్ ఎక్కినారు. పొద్దున్నే లెగుస్తూ మేము కూలి పనులకు పోతాము మేము నీళ్లు కోసం చాలా అవస్థలు పడుతున్నామని ఊరు నుంచి వెళ్ళిపోతున్న గ్రామస్తులు ఇంటి పన్నుల మీద డబ్బులు వసూలు చేస్తానికి కాళీ ఉంటుంది. కానీ నీళ్లు పైపులు పాడైపోతే బాగు చేయాలని ఉద్దేశం లేదా అని అడుగుతున్న గ్రామస్తులు మా ఊరిలో డ్రైనేజీల్లో బ్లీచింగ్ లేదు. దానివల్ల విష జ్వరాలు వస్తున్నాయి. అని ఎన్నిసార్లు పంచాయతీ సిబ్బందితో చెప్పిన, పంచాయతీ సెక్రటరీతో చెప్పిన చెవుటోడు ముందు శంఖం ఊదినట్టే గానే ఉంటుంది. ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవట్లేదు ఇప్పుడు దీనికి తోడు పైపులు పగిలి నీళ్లు లేకపోయినా కానీ మా బాధ తీర్చే వాళ్ళు ఎవరూ లేరని ఆడవాళ్లు బిందెలు పట్టుకొని రోడ్డు ఎక్కామని చెప్తున్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు మేము రోడ్డు మీద బిందెలతో నుంచోలేదు. అని ఇవాళ ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక మేము ప్రతి దానికి బాధపడుతున్నామని మమ్మల్ని పట్టించుకునే వాళ్ళు ఎవరూ లేరు అని గ్రామస్తులు బాధపడుతున్నారు. ఇప్పటికైనా మా సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అందరు పాల్గొన్నారు.

# పర్కిబండ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు.

గాయత్రి వార్తలు



సద్దుల బతుకమ్మ వేడుకలు పురస్కరించుకుని మండల పరిధిలోని పర్కిబండ గ్రామంలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆడపడుచులు పువ్వులతో బతుకమ్మను పేర్చి పులకు పూజచేసే గొప్ప సంస్కృతి మన తెలంగాణ అని అన్నారు. ఈ వేడుకలు పురస్కరించుకొని గ్రామ నాయకులు లక్ష్మణ్ సింగ్ మహిళలకు కోలాట కోలలు పంపిణీ చేశారు. ఆడపడుచులు నూతన వస్త్రాలు ధరించి నాట్యలతో ఆటపాటలతో సంతోషంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు నాయకులు, మహిళలు, చిన్నారులు యువత పాల్గొన్నారు.



# ‘మన శంకరవరప్రసాద్ గారు’.. అప్‌డేట్ వచ్చేసింది

అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం ‘మన శంకరవరప్రసాద్ గారు’. చిరుతో పాటు ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌లో ఉంది. తాజాగా దర్శకుడు ఓ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవి సరసన నయనతార నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె పాత్రను పరిచయం చేస్తూ అనిల్ ఓ పోస్టర్ పంచుకున్నారు. ఈ సినిమాలో నయనతార శశిరేఖ పాత్రలో నటిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. ఆమెతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెచ్చారని తెలిపారు. దసరా సందర్భంగా మరో సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ఓ ప్రత్యేక సెట్‌లో పాటల చిత్రీకరణ జరుగుతోంది. ఈ పాటలు చిరు కెరీర్‌లోనే సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని టీమ్ గతంలోనే తెలిపింది. 2026 సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 5 నుంచి వెంకటేశ్ ఈ షూటింగ్‌లో భాగం కానున్నారు.

# కిల్లర్ కోసం వేట



పోలీసుల కంటే కూడా ఒక అడుగు ముందే ఉంటూ వ్యూహాల్ని మార్చే ఓ కిల్లర్ కోసం వేట ఎలా సాగింది? చివరికి ఎలా దొరికిపోయాడనేది తెలియాలంటే ‘ఆర్యన్’ చూడాల్సిందే. విష్ణు విశాల్ కథానాయకుడిగా తెరకెక్కిన ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ చిత్రమిది. సెల్వ రాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి ముఖ్య పాత్రలు పోషించారు. ప్రవీణ్.కె దర్శకుడు. శుభ్ర, ఆర్యన్ రమేశ్‌తో కలిసి విష్ణు విశాల్ నిర్మించారు. ఈ నెల 31న తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానున్న ఈ సినిమా టీజర్ మంగళవారం విడుదలైంది. “బాధితుడి పేరుని ప్రకటించాకా గంటలోనే హత్య చేసే సీరియల్ కిల్లర్ లక్ష్యం ఏమిటి? అంత ప్రమాదకారి అయిన ఆ కిల్లర్ ఎవరో కనిపెట్టేందుకు ఓ యువ పోలీసు అధికారి చేసిన పరిశోధన ఎలా సాగిందనే విషయాలు సినిమాకి హైలెట్‌గా నిలుస్తాయ’ని సినీ వర్గాలు తెలిపాయి.

# వయ్యారి.. తిప్పుకు తిరిగే ఓ నారి!



తిరువీర్, టీనా శ్రావ్య జంటగా రాహుల్ శ్రీనివాస్ తెరకెక్కించిన చిత్రం ‘ప్రీ వెడ్డింగ్ షో’. సందీప్ అగరం, అశ్మితా రెడ్డి సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా నవంబరు 7న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఈ చిత్ర గీతాన్ని విడుదల చేశారు. “వయ్యారి వయ్యారి.. తిప్పుకు తిరిగే ఓ నారి” అంటూ సాగిన ఈ పాటకు సురేశ్ బొబ్బిలి స్వరాలు సమకూర్చగా.. సనారే సాహిత్యమందించారు. యశ్వంత్ నాగ్, సింధుజ శ్రీనివాసన్ ఆలపించారు. “ఇది ఓ వెడ్డింగ్ ఫొటోగ్రాఫర్ చుట్టూ తిరిగే ప్రేమకథగా ఉంటుంది. అతనికి ఎదురైన ఓ వింత సమస్య.. దాని వల్ల పుట్టే వినోదం అందర్నీ ఆకట్టుకుంటాయి” అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి కూర్పు: నరేశ్ అడుప, ఛాయాగ్రహణం: కె సోమశేఖర్.

# ‘మహాకాళి’లో శుక్రాచార్యుడు



‘హనుమాన్’ విజయం దర్శకుడు ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌కు కొత్త జోష్‌ను అందించింది. ఈ జోరులోనే ఇప్పుడీ యూనివర్స్‌లో నుంచి రానున్న తొలి ఫీమేల్ సూపర్ హీరో చిత్రం ‘మహాకాళి’. దీనికి ప్రశాంత్ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. రివాజ్ రమేశ్ దుగ్గల్ నిర్మిస్తున్నారు. బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా ఇందులో శుక్రాచార్యుడి పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ విషయాన్ని చిత్ర బృందం మంగళవారం అధికారికంగా ప్రకటిస్తూ.. ఆయన పాత్ర ఫస్ట్‌లుక్‌ను నెట్టింట పంచుకుంది.

# ఫ్యాషన్ గురించి నేనెందుకు పట్టించుకోకూడదు?



ఎదుగుతున్నప్పుడు విన్న మాటలే తనని బలంగా మార్చాయని అంటోంది బాలీవుడ్ తార భూమి పెడ్నేకర్. ‘టాయిలెట్: ఏక్ ప్రేమ్ కథా’, ‘భక్షక్’ లాంటి శక్తిమంతమైన కథల్ని ఎంపిక చేసుకుంటూ ప్రేక్షకుల్ని అలరిస్తున్న కథానాయికీమె. ఈ ఏడాది ప్రారంభంలోనే ‘ది రాయల్స్’ సిరీస్‌తో ఓటీటీ వేదికగా సందడి చేసిన ఈమె.. ఎంచుకునే చిత్రాలే తనలోని మార్పుకు కారణమని చెప్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న భూమి.. తన సినీ ప్రయాణం, బాల్యం గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. “చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టి పదేళ్లు పూర్తయ్యాయి. నేను యశ్ రాజ్ ఫిల్మ్ రూపొందించిన ‘దమ్ లగా కే హైసా’తో టీనేజర్‌గా ఉన్నప్పుడే సినీ ప్రయాణాన్ని ప్రారంభించాను. బాలీవుడ్‌లో పెద్ద హీరోయిన్ కావాలని కలలు కన్నా. మొదట్లో గుర్తింపు, అవకాశాల కోసం ఎదురుచూశా. కానీ నేడు నేను కోరుకున్నవన్నీ సాధించా. ఒక నటిగా చాలా అభివృద్ధి సాధించాను. నా తొలి సినిమా ప్రభావం, ఉనికిని నేను ఇప్పటికీ మర్చిపోలేను. ఇదే నన్ను ప్రేక్షకులకు దగ్గర చేసింది. ఆ సమయంలోనే సినిమా చాలా శక్తిమంతమైన సాధనమని గ్రహించా. నా కళతో సినీప్రియుల్లో స్ఫూర్తి నింపాలనుకున్నా. అందుకే ‘భక్షక్’, ‘సోంచిరియా’, ‘బధాయి దో’ లాంటి కథల్ని ఎంపిక చేసుకున్నా. ఇవి మహిళ గౌరవం, జర్నలిజం లాంటి ఇతివృత్తాలను అన్వేషించాయి. ఈ పదేళ్లు ప్రతి క్షణం నా కల కోసం బతికాను. మరిన్ని వైవిధ్యమైన కథలతో నా చివరి శ్వాస వరకూ నటిస్తూనే ఉండాలని కోరుకుంటున్నా”.

### అది నా వ్యక్తిగత నిర్ణయం

“సినీ రంగంలోకి రావడం వల్ల జీవితంలో ఎన్నో కొత్త విషయాలు జరిగాయి. గత రెండేళ్లుగా నా కెరీర్ ఇంకా ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే ధైర్యంగా, సినిమాను దాటి మాట్లాడే అవకాశం దొరికింది. నాకు ఇది చాలా పెద్ద మార్పు. తొలినాళ్లలో నా వృత్తి కారణంగా కొన్ని నియమాలను పాటించేదాన్ని. ఇప్పుడు ఎందుకో నేను ఫ్యాషన్ పట్ల చాలా ఉత్సాహంగా ఉన్నా. “ఆమె ఎందుకు అంత కష్టపడుతోంది. ఆమె చాలా మంచి నటి. ఫ్యాషన్ గురించి ఎందుకు పట్టించుకోవాలి..” అంటూ ఈ మధ్య కొంత మంది సామాజిక మాధ్యమాల్లో నాపై కామెంట్లు చేస్తున్నారు. కానీ నేను ఎందుకు ఫ్యాషన్ గురించి పట్టించుకోకూడదు? ఏం చేయాలో, చేయకూడదో అనేది నా వ్యక్తిగత నిర్ణయం. ఫ్యాషన్ అనేది నా ప్రతిభను ప్రపంచానికి చెప్పడానికి ఓ గొప్ప మార్గం. ఇటీవల సొంతంగా కొన్ని బ్రాండ్‌లను కూడా ప్రారంభించడంతో మరో కొత్త అధ్యాయానికి కూడా నాంది పలికాను”.

### ఎగతాళి, వెక్కిరింపులే ఎక్కువ

“నన్ను ఎవరైనా నువ్వు ఇది చేయలేవు.. నీ వల్ల కాదు అంటే నన్ను నేను సవాలు చేసుకొని రంగంలోకి దిగుతా. బాల్యం నుంచి ఇలాంటి మాటలే వింటూ పెరిగా. చాలా సందర్భాల్లో నన్ను ‘ఏంటి ఆమె నటి అవుతుందా?’ అని ఎగతాళి చేసేవారు. వెక్కిరించేవారు. కానీ అవేమీ నాపై ప్రభావం చూపించలేదు. అనుకున్నట్లుగానే నేను ఒక అద్భుతమైన ఫిల్మ్ స్టూడియోలో కాస్టింగ్ విభాగంలో అడుగుపెట్టాను. అక్కడే ఎంతో కష్టపడి అన్నీ నేర్చుకున్నా. ఈ ప్రయాణంలో నాకు ఆ దేవుడే అండగా ఉన్నాడేమో అనిపిస్తుంది. ‘దమ్ లగా కే హైసా’ చిత్రంలో నటించడం నాకో గొప్ప అవకాశం. నా కలలకు దారి చూపించిందీ సినిమా”.

### వీటిని పట్టించు కోకపోతేనే.. ప్రశాంతత

“నటీనటులందరు సోషల్ మీడియాలో విమర్శలు ఎదుర్కోవడం ఈరోజుల్లో సాధారణం అయిపోయింది. దీన్ని ట్రోలింగ్, బెదిరింపు.. ఇలా మీరు దానిని ఏ విధంగా పిలిచినా.. మనం దానికి అలవాటు పడ్డాం అనేది మాత్రం నిజం. కానీ మహిళల్ని లక్ష్యంగా చేసుకున్నప్పుడు దానిని ఎలా ఎదుర్కోవాలో ఇప్పటికీ నాకు తెలియదు. ఈ విషయంలో ధైర్యంగా లేకపోయినా.. కచ్చితంగా వాటిని తట్టుకొని నిలబడగలనని తెలుసు. మనం సోషల్ మీడియా ఆధిపత్యం చెలాయిస్తున్న ప్రపంచంలో జీవిస్తున్నాం. ఎంతో మంది వారి అభిప్రాయాలను మనపై రుద్దుతుంటారు. వాటిని అంతగా పట్టించుకోకపోతేనే.. ప్రశాంతంగా ఉండొచ్చనేది నా అభిప్రాయం”.

# వివాదంపై స్పందించిన దీపికా పదుకొణె.. ఏమన్నారంటే!



గత కొన్ని రోజులుగా దీపికా పదుకొణెకు సంబంధించిన కొన్ని విషయాలు వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. తాజాగా ఆమె వీటిపై స్పందించారు. ఇటీవల జరిగిన ఫరాఖాన్ అంశంపై ఓ మీడియా కథనానికి రిప్లై రూపంలో స్పష్టతనిచ్చారు. అలాగే తన స్వభావం గురించి మరో ఇంటర్వ్యూలో మాట్లాడారు. తానుఎప్పుడూ, దేనికీ భయపడలేదని చెప్పారు.

### ఫరాఖాన్ అంశంపై రిప్లై..

ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్, దీపికా ఒకరినొకరు ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకొన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఫరాఖాన్ ఘాటుగా స్పందించారు. దీనికి సంబంధించిన కథనాన్ని రాసిన మీడియాకు ఆమె రిప్లై పెట్టారు. సోషల్ మీడియాలో కాకుండా డైరెక్ట్‌గా మాట్లాడుకోవాలని తాను, దీపిక నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అందుకే పుట్టినరోజు శుభాకాంక్షల పోస్ట్‌లు కూడా పంచుకోమన్నారు. అలాంటివి దీపికకు నచ్చవని చెప్పారు. చిన్న విషయాలను ఇలా వివాదాస్పదంగా మార్చొద్దని కోరారు. దీనికి దీపిక కూడా రిప్లై పెట్టారు. ఫరాఖాన్ కామెంట్స్ తాను కూడా చెప్పాలనుకున్నానన్నారు. తథాస్తు.. అంటూ చేతులు జోడించిన ఎమోజీలను పంచుకున్నారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది.

### దేనికీ భయపడను..

సినిమాలకు రేటింగ్స్ ఇచ్చే ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ తాజాగా 26 ఏళ్ల సినిమాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఒక్కో ఏడాదిలో విశేష ఆదరణ పొందిన చిత్రాల జాబితాను పంచుకుంది. ఇందులో దీపిక నటించిన 10 చిత్రాలు ఉండడం విశేషం. దీనిపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. “నా కెరీర్‌లో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. సవాళ్లను స్వీకరించడంలో భయపడలేదు. వాటికీ ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను. ప్రశ్నించడానికి కూడా వెనుకాడను. నా కుటుంబం, అభిమానుల సహకారం, ప్రేమాభిమానాలే నాకు విమర్శలను ఎదుర్కోగల శక్తినిచ్చాయి. ఈ నివేదిక నాలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచింది” అని తెలిపారు.